# దశ

WWW.DASHANEWS.COM

గురువారం 07 08 2025

సంపుటి 1 సంచిక 99

పేజీలు : 02

UDYAM / TS-09-0148996

నిజం.. నిర్భయంగా..


## చరిత్రలో ఈ రోజు



**2015:** జాతీయ చేనేత దినోత్సవం


**1925:** వ్యవసాయ శాస్త్రవేత్త, హరిత విప్లవ పితామహుడు ఎం.ఎస్. స్వామినాథన్ జననం (చిత్రంలో)

**1941:** భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ మరణం


**1966:** అమెరికన్ ఇంటర్నెట్ ఆంట్రప్రెన్యూర్, వికీపీడియా స్థాపకుడు జిమ్మీ వేల్స్ జననం

**1980:** భారతదేశపు బ్యాడ్మింటన్ క్రీడాకారుడు చేతన్ ఆనంద్ జననం.

**2018:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎం.కరుణానిధి మరణం



# రైలుకే సై



### రైలు ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్..

### కొవిడ్ తర్వాత ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటకానికి డిమాండ్

### టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడంతో ఇబ్బందులు ..

**దశ, హైదరాబాద్:** రైల్వే.. దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ. రోడ్డు మార్గాలు ఉన్నా.. దూరప్రాంత ప్రాయాణాలకు ఎక్కువ మంది ఉపయోగించే రవాణా సాధనం రైలు. పేద, మధ్యతరగతిలోపాటు సంపన్నులు కూడా రైలు ప్రయాణాన్ని సౌకర్యంగా భావిస్తారు. భారత రైల్వే ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. కానీ, ఇప్పటికీ రద్దీకి తగినట్లుగా రైలు సౌకర్యాలు అందుబాటులో లేవు. ఏటా వేలాది మంది ప్రయాణికులు టికెట్ రద్దు చేసుకోవడమే ఇందుకు నిదర్శనం. గడిచిన మూడేళ్లలో 1.09 కోట్ల టికెట్లు రద్దయ్యాయి. దీంతో రైల్వే భారీగా ఆదాయం కోల్పోయింది. ఇందుకు ప్రధాన కారణం రైలు టికెట్ కన్‌ఫామ్ కాకపోవడమే. కొవిడ్ తర్వాత ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటకం వైపు పెరిగిన ఆసక్తి రైలు ప్రయాణ డిమాండ్‌ను గణనీయంగా పెంచింది. అయితే, వెయిటింగ్ లిస్ట్ సమస్య, టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడం వల్ల ప్రయాణికులు ప్రయాణాలను రద్దు చేసుకోవాల్సి వస్తోంది. ఇంత పెద్ద ఎత్తున టికెట్లు రద్దయ్యాయంటే.. దేశంలో రైళ్ల డిమాండ్ ఏ మేరకు

..మిగతా 2వ పేజీలో →



## ప్రొ. జయశంకర్ కు సీఎం నివాళులు



**దశ, హైదరాబాద్:** ప్రత్యేక రాష్ట్ర సాధనే ఉఛ్వాసం, నిఛ్వాసాలుగా జీవిత పర్యంతం గడిపిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ సమాజం సదా గుర్తుంచుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన నిర్విరామ కృషిని, సేవలను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. జయశంకర్ సార్ స్వరాష్ట్ర కలల జెండాను.. భవిష్యత్ అజెండాను ఎన్నడూ వదలిపెట్టలేదన్నారు. తెలంగాణే శ్వాసగా, ధ్యాసగా, లక్ష్యంగా బతికారని, కోట్లాది సకల జనుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారన్నారు.



## రాజకీయాలకు దూరంగా ఉన్నాను

రాజకీయాలకు దూరంగా ఉన్నా విమర్శలు ఆగడం లేదని చిరంజీవి అన్నారు. వాటిపట్ల తాను స్పందించనని స్పష్టం చేశారు. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికపై ఇన్ డైరెక్ట్ కౌంటర్ ఇచ్చారురాజకీయాలకు మెగాస్టార్ చిరంజీవి దూరమై చాలా రోజులైంది. అయినా సరే ఆయనపై రాజకీయ నాయకులు చేసే విమర్శలు ఆగడం లేదు. ఫోనిక్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఆ వేదికపై రాజకీయ విమర్శలకు తాను స్పందించనని, తాను చేసే మంచి తనకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.

**దశ, హైదరాబాద్**



## మహువా మొయిత్రా రిసెప్షన్లో రేవంత్

**దశ, న్యూఢిల్లీ:** టీఎంసీ ఫైర్ బ్రాండ్, ఎంపీ మహువా మొయిత్రా.. బిజు జనతా దళ్ మాజీ ఎంపీ పినాకీ మిశ్రా రిసెప్షన్ ఢిల్లీలో అట్టహాసంగా జరిగింది. హోటల్ లలిత్‌లో జరిగిన వీరి రిసెప్షన్‌కు.. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సహా ఇండియా కూటమి నేతలు, పలు రాష్ట్రాల సీఎంలు హాజరయ్యారు. ఇందులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా ఉన్నారు. మహువా మొయిత్రాపినాకీ మిశ్రాల వివాహం.. మే 30వ తేదీన అతికొద్ది మంది సన్నిహితుల మధ్య జర్మనీలో జరగ్గా.. 2 నెలల తర్వాత ఢిల్లీలోనిర్వహించారు.

## 42 శాతం బిల్లులకు ఆమోదం తెలపాలి

### ఢిల్లీలో పోరుబాట ధర్నా కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



**దశ, ఢిల్లీ:** స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి శాసనసభ ఆమోదించిన రెండు బిల్లులకు వెంటనే ఆమోదం తెలపాలని సీఎం రేవంత్ రెడ్డి గారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం దాటొద్దని పరిమితి విధిస్తూ చేసిన చట్టాన్ని సవరిస్తూ జారీ చేసిన ఆర్డినెన్స్ కు కూడా ఆమోదముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన బిల్లులను ఆమోదించాలన్న అంశంపై ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన పోరుబాట ధర్నా కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ ధర్నాలో పార్లమెంట్ లో ప్రతిపక్ష ఇండియా కూటమికి చెందిన పలువురు పార్లమెంట్ సభ్యులు పాల్గొని ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న తెలంగాణ సంకల్పానికి మద్దతును ప్రకటించారు.

ఈ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో నినదించిన విషయాలను తెలంగాణ గ్రామ గ్రామాన చేరవేయాలి. ఒక గొప్ప లక్ష్యంతో ఢిల్లీ వేదికగా పోరాటం సాగిస్తున్నాం. రాష్ట్రపతి గారు మా బిల్లులను వెంటనే ఆమోదించండి..” అని విజ్ఞప్తి చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో డీఎంకే, సమాజ్ వాది, ఎన్సీపీ, శివసేన, సీపీఎం తదితర పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు పాల్గొని తెలంగాణ సంకల్పించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు మద్దతును ప్రకటించారు.




## పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**దశ, పెద్ద అంబర్ పేట:** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ గారి 91 వ జయంతి సంధర్భముగా పెద్ద అంబర్పేట్ పురపాలక సంఘ కార్యాలయములో మున్సిపల్ కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జయశంకర్ సార్ జయంతి, ఘనంగా నిర్వహించడం, ఆయన సేవలను స్మరించుకోవడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ప్రొఫెసర్ గా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సిద్ధాంత కర్తగా ప్రజల్లో చెరగని ముద్ర వేసిన మహోన్నతుడు కొత్తపల్లి జయశంకర్ సార్ అని కొనియాడారు. జయశంకర్ సార్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసి ఆజన్మాంతం బ్రహ్మచారిగా గడిపారని... ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను గల్లీ నుంచి ఢిల్లీ దాకా వ్యాప్తి చేయడంలో ఆయన పాత్ర మరవలేనిదని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమములో మేనేజర్ కిరణ్ కుమార్ , టిపిఓ మధు, ఏ ఈ శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం పనులను త్వరగా పూర్తి చేయాలి



**దశ, రంగారెడ్డి :** జిల్లాలో డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కార్యాలయం నుండి హౌసింగ్ విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఆర్డీఓలు, తహశీల్దార్లు మరియు ఎంపీడీఓలతో డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపు మరియు పెండింగ్ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూం ఇళ్లకు ఇప్పటికే ఎంపికైన లబ్ధిదారులకు కేటాయింపు ఇవ్వడానికి స్థానిక ప్రజా ప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకోవాలని అన్నారు. 15 రోజుల్లోగా లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, పిడి హౌసింగ్, విద్యుత్, ఆర్.డబ్ల్యూఎస్ అధికారులకు కలెక్టర్ సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో సిపిఐ నేత మృతి

**దశ, సూర్యాపేట:** సూర్యాపేటలోని ఎన్టీఆర్ పార్క్ జాతీయ రహదారి 65 పై వద్ద బుధవారం తెల్లవారుజామున లారీ కారు ఢీకొన్న ప్రమాదంలో సిపిఐ నేత అయోధ్య మృతి చెందారు. ఘటనలో కారు డ్రైవర్ కి గాయాలు కాగా సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కి తరలించారు.

### అయోధ్య మరణం పార్టీకి తీరని లోటు : ఆందోజు

**దశ, పెద్ద అంబర్ పేట :** విజయవాడ హైవే లో సూర్యాపేట దగ్గరబుధవారం ఉదయం జరిగిన కార్ లారీ రోడ్డు ప్రమాదంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య అక్కడి అక్కడే మరణించిన్నారు. ఆయన మరణం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారీ, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ యాదిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్ గారి ఆధ్వర్యంలో రావినారాయ రెడ్డి కాలనీ ఫేస్ 3 గుడిసెవాసుల సమక్షంలో కామ్రేడ్ అయోధ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.






## రేషన్ కార్డులు కాంగ్రెస్ తరపునా ..లేక ప్రభుత్వం తరపున నా? : సబిత

దమ్ము ధైర్యం ఉంటే ప్రోటోకాల్ పాటిస్తూ కార్యక్రమాలు చేయాలని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ప్రోటోకాల్ ఉల్లంఘించిన విషయంలో మంత్రి శ్రీధర్ బాబుపై సబితా ఇంద్రారెడ్డి సీరియస్ అయ్యారు. కేవలం స్థానిక సంస్థలు వస్తున్నాయని వాళ్లిచ్చే 1700 రేషన్ కార్డులకు ఇంత డబ్బా కొట్టుకుంటున్నారు. ప్రజాపాలన అంటే పోలీసులను పెట్టుకొని కార్యక్రమాలు చేయడమా అని ప్రశ్నించారు. రేషన్ కార్డులు కాంగ్రెస్ పార్టీ తరపున ఇస్తున్నారా లేక ప్రభుత్వం తరపున ఇస్తున్నారా? ఏదో గాంధీ భవన్ లో నిర్వహించే రాజకీయ కార్యక్రమం లాగా అర్హత లేని వ్యక్తులను స్టేజీపైన ఎలా కూర్చోబెడతారు? కేవలం లబ్ధిదారులకు నష్టం జరగొద్దనే మౌనంగా బయటికి వచ్చానని అన్నారు.

**దశ, రంగారెడ్డి**

## బీఆర్ఎస్ పాలనలో పేదోడు పేదోడిగానే ఉన్నాడు: కొప్పుల వేణారెడ్డి

**దశ, సూర్యాపేట ప్రతినిధి:** పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో పేదోడు పేదోడుగానే ఉన్నాడు తప్ప వారు మాత్రం లక్షల కోట్లు పంచుకున్నారని ప్రజలకు చేసిందేమి లేదని వారి గొప్పలు చెప్పుకునేందుకు ఇది రాజకీయ వేదిక కాదని ప్రభుత్వ కార్యక్రమంలో సభ్యతగా నడుచుకోవాలని లేకుంటే కార్యకర్తల ఆగ్రహానికి గురి కాక తప్పదని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొనగా శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేసిన ప్రసంగంపై తీవ్రంగా మండి పడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అనవసర వ్యాఖ్యలు చేసి గందరగోళానికి తెర లేపారని ఇది సరి కాదన్నారు. కేవలం డబ్బుతోనే అయన ఎమ్మెల్యేగా గెలిచారని ఆరు నెలలు తిరగకుండానే ఎంపీ అభ్యర్థికి 76వేల మేజార్టీ రావడమే అందుకు నిదర్శనమన్నారు. అత్మకూర్ ఎస్ మండలంలో ఇప్పటి వరకు 700ల మందికి ఇండ్లు ఇచ్చామని రాని వారికి కూడా త్వరలోనే ఇచ్చే కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. గత 20యేళ్ళ క్రితం నుంచి చూసుకుంటే మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్రెడ్డి చేసిన అభివృద్దే కనిపిస్తుందని రాష్ట్రంలో బియ్యం, వడ్లు, ఇసుక బుక్కింది వారేనని ప్రతి మాఫియా వెనుక ఉన్నది బీఆర్ఎస్ నాయకులే అని అన్నారు.

# దశ

నిజం.. నిర్భయంగా..





WWW.DASHANEWS.COM




## జాతీయ గృహ ప్రయాణాలపై హుజురాబాద్లో సర్వే

**దశ, హుజురాబాద్:** కేంద్ర గణాంకాల విభాగం (ఎన్ ఎస్ ఓ) ఆధ్వర్యంలో జాతీయ గృహ ప్రయాణాలపై దేశవ్యాప్తంగా చేపట్టిన సర్వేలో భాగంగా బుధవారం హుజురాబాద్ పట్టణంలో అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సర్వేలో సేకరించిన సమాచారం గోప్యంగా ఉంటుందని, అభివృద్ధి ప్రణాళికలు, విధానాల రూపకల్పన కోసం మాత్రమే ఉపయోగిస్తామని తెలిపారు. ప్రజలు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. తప్పుడు సమాచారం ప్రభుత్వ పాలనలో లోపాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఎమ్మార్వో కనకయ్య, ఎంపీడీవో సునీత, ఎంపీఎస్ఓ జ్యోతి, కరీంనగర్(ఎన్ ఎస్ ఓ)హెడ్ ఆఫ్ ది ఆఫీస్ గోవర్ధన శ్రీనివాసరావుతో పాటు ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం

❖ పెద్ద అంబర్పేట్ కమిషనర్ రవీందర్రెడ్డి



**దశ, అబ్దుల్లాపూర్మెట్ :** ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దామని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ ఎస్. రవీందర్రెడ్డి అన్నారు. బుధవారం పెద్ద అంబర్పేట్ పరిధిలోని వ్యాపార, కిరాణం, తదితర షాపులలో ప్లాస్టిక్ వాడకంపై ప్రత్యేకమైన తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్స్ 125 మైక్రాన్ కన్నా తక్కువ క్వాలిటీ వాడుతున్న దుకాణ యజమానులపై జరిమానాలు వేశారు. ఈ తనిఖీలలో మొత్తం రూ.15,000లు జరిమానాలు విధించారు. అనంతరం కమిషనర్ రవీందర్రెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని దుకాణదారుల ప్లాస్టిక్ వాడాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్స్ 125 మైక్రాన్ కన్నా తక్కువ క్వాలిటీ వాడకూడదని.. ఒకవేళ అలాంటి కవర్లను వాడితే దుకాణదారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అలాగే ప్రతి ఒక్క దుకాణదారులను ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని.. లేనియెడల జరిమానాలు విధించి మున్సిపల్ యాక్ట్-2019 ప్రకారం సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ కిరణ్, వార్డు ఆఫీసర్ శశిధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయం ఉపాధి సాధించాలి

❖ కార్పొరేటర్లు నవజీవన్ రెడ్డి, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

**దశ, ఎల్బీనగర్ :** యువత స్వయం ఉపాధి సాధించి, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన యువతీయువకుల కోసం ట్రెయిన్ ట్రస్టు ఆధ్వర్యంలో హయత్నగర్ మదర్ డైరీ రోడ్, నయారా పెట్రోల్ పంప్ వెనుక భాగంలో శిక్షణ శిబిరం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ట్రస్టు సీఈవో అమిషా ప్రభు, హయత్నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ.. వికలాంగులు, సామాజికంగా వెనుకబడిన యువతీయువకులకు ఉపాధి ఆధారిత శిక్షణ తీసుకుంటే జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. ట్రెయిన్ ట్రస్టు చేస్తున్న సేవా కార్యక్రమాలకు మా పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఫౌండర్ శ్రీనివాస్, నర్సింహ, దీక్ష, ట్రెయిన్ ట్రస్టు సిబ్బంది అఖిల్, శిరీష, ఉపేందర్, రాజశేఖర్, పవన్, సుమిత, దీపిక, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహనికి నివాళులు



**దశ , మేడ్చల్ మల్కాజిగిరి:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు మనందరికీ ఆదర్శమని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాముయాదవ్, బైరు అనిల్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శునకాల దాడిలో జాతీయ పక్షి నెమలి మృతి



**దశ, హుజూరాబాద్:** హుజూరాబాద్ పట్టణంలోని ఇల్లందులవాడ ప్రాంతంలో శునకాల దాడిలో ఒక నెమలి మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం, పట్టణంలోని జనసాంద్రత గల ప్రాంతంలో ఒక నెమలి కనిపించింది. అప్పటికే దానిని చూసిన కొన్ని శునకాలు దానిపై దాడికి పాల్పడ్డాయి. ఈ దాడిని గమనించిన ఒక పాల వ్యాపారి నెమలిని శునకాల బారి నుంచి కాపాడి, వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని నెమలికి ప్రథమ చికిత్స చేయడానికి ప్రయత్నించగా, అప్పటికే అది ప్రాణాలు కోల్పోయిందని నిర్ధారించారు. దీంతో అటవీశాఖ అధికారులు నెమలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వేధిస్తే కఠిన చర్యలు

❖ రాచకొండ సిపి జి.సుధీర్ బాబు

❖ పదిహేను రోజుల్లో 187 మంది పోకిరీలపై కేసు

**దశ, ఎల్బీనగర్:** మహిళలు, యువతులను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వేధింపులపై మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు అన్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలు, మహిళలను వేధించే పోకిరీలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ.., వారిని,వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని తెలిపారు.రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు బుధవారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలు, యువతులను వేధింపులకు గురిచేస్తున్న 187 (మేజర్స్ 80 ,మైనర్స్107) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. వారికి ఎల్బీనగర్ లోని రాచకొండ క్యాంపు కార్యాలయంలో (ఉమెన్ సేఫ్టీ ఆఫీసు) ఈవ్ టీజర్లకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలర్లు కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల 16 నుంచి 31వ తేదీ వరకు 217 ఫిర్యాదులు అందాయని తెలిపారు. వచ్చిన ఫిర్యాదుల్లో ఫోన్ల ద్వారా వేధించినవి 36 , సోషల్ మీడియా ద్వారా వేధించినవి 82, నేరుగా వేధించినవి - 99 ఉన్నాయి. వీటిలో క్రిమినల్ కేసులు4, పెట్టి కేసులు53 కాగా, 133 మందికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి.ఉషారాణి తెలిపారు. జులై 16 నుంచి 31వ తేదీ వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 66 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 12110 మందికి మహిళా చట్టాలు, హక్కులు, నేరాలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ ఇన్ స్పెక్టర్లు ఎం.ముని, జె.హానుమంతు జి. అంజయ్య, అడ్మిన్ ఎస్సై రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కొత్త బస్టాండ్ నుంచి శంకర్ విలాస్ సెంటర్ వరకు షాప్ బోర్డులను తొలగించిన అధికారులు




**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న ప్రజలకు, వాహనదారులకు ఉపశమనం కలిగించే విధంగా సూర్యాపేట మున్సిపల్ సిబ్బంది, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సమన్వయంతో కలిసి ట్రాఫిక్ సమస్య నుంచి ప్రజలను విముక్తి కలిగిస్తున్నారు. షాపుల ముందు అడ్డుగా ఉన్న బోర్డులు తొలగించడం పట్ల పట్టణ ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే దంతాలపల్లి సూర్యాపేట రోడ్డు మీదుగా సూర్యాపేటకు వచ్చే మార్గంలో విపరీతంగా భారీ వాహనాలు వస్తున్న నేపథ్యంలో పోలీస్ సిబ్బంది రోడ్డు డైవర్షన్ చేయక పోవడంతో అనవసరంగా వాహనాలు పట్టణంలోకి ప్రవేశించి ట్రాఫిక్ సమస్యను సృష్టిస్తున్నాయి. దానివల్ల దుమ్ము, ధూళి తో పాటు ట్రాఫిక్ సమస్యతో సూర్యాపేట పట్టణానికి రోజుకు వేలాదిమంది తమ సొంత పని నిమిత్తం వస్తుంటారు. కాబట్టి భారీ వాహనాలను డైవర్షన్ చేసి ప్రజలకు ఉపశమనం కలిగించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## సీసీ రోడ్డు పనులపరిష్కారం



**దశ , మేడ్చల్ మల్కాజ్గిరి:** ఈరోజు మల్కాజ్గిరి పరిధిలోని బి ఆర్ ఎస్ మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సూచనలను మేరకు ఓల్డ్ మల్కాజ్గిరి మరియు మైనారిటీ కాలనీలో మాజీ కార్పొరేట్ జగదీష్ గౌడ్ సిసి రోడ్డు పనులను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రుల ఉత్సవాలపై సమావేశం




**దశ, మేడ్చల్ మల్కాజ్గిరి:** గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా, సామరస్యంగా జరగాలన్నదే లక్ష్యమని, అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానాఅన్నారు. బుధవారం మల్కాజ్గిరి జిహెచ్ఎంసి ఆఫీస్ రాబోయే గణేష్ నవరాత్రుల ఉత్సవాల నిర్వహణ కోసం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి , వివిధ శాఖలతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. మండపాల వద్ద ప్రతిరోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేస్తారని, బ్లాక్ కవర్ల ఏర్పాటు చేస్తామని, చెత్తను స్వచ్ఛ ఆటోలు లకు అందించాలని సూచించారు.

## బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) డిమాండ్

**దశ హుజురాబాద్/జమ్మికుంట,** ఆగస్టు 6: జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాల్లోని వైన్ షాపుల నుంచి అక్రమంగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా అవుతోందని, దీనిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మరియు పీడీఎస్యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కొన్ని వైన్ షాపుల యజమానులు అధిక లాభాల కోసం ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. బిర్యానీ సెంటర్లు, ఫాస్ట్ఫుడ్ సెంటర్లు, హోటళ్ళలో గంటల తరబడి మద్యం సేవించడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ బెల్ట్ షాపులలో అధిక ధరలకు మద్యం అమ్మడమే కాకుండా నాణ్యతలేని తినుబండారాలు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగన్ తదితరులు పాల్గొన్నారు.

# రైలుకే సై

**మొదటి పేజీ తరువాయి**

ఉందో అర్థమవుతుంది.కొవిడ్ మహమ్మారి తర్వాత ప్రజలు ప్రకృతి పర్యాటక కేంద్రాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలైన తిరుపతి, విశాఖపట్నం, ఢిల్లీ వంటి ప్రాంతాలకు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. విమాన టికెట్ల ధరలు గణనీయంగా పెరగడంతో రైలు ప్రయాణం సరసమైన ఎంపికగా మారింది. అయితే, సికింద్రాబాద్, విజయవాడ, తిరుపతి వంటి ప్రధాన మార్గాల్లో రైళ్ల సంఖ్య డిమాండ్ను తట్టుకోలేకపోతోంది. పండగలు, వేసవి సెలవుల సమయంలో సగటున 400-500 సీట్ల వెయిటింగ్ లిస్ట్ సాధారణమైంది. దీంతో చాలామంది బుకింగ్కు దూరంగా ఉంటున్నారు. లేదా టికెట్ కన్ఫర్మ్ కాకపోవడంతో ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు.మూడేళ్లలో దక్షిణ మధ్య రైల్వేలో 1.09 కోటి టికెట్లు రద్దయ్యాయి, సగటున ఏటా 36.3 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణానికి దూరమయ్యారు. ఇందులో 66% (72.13 లక్షలు) స్లీపర్ క్లాస్ టికెట్లు, చైర్కార్లో 1.15 లక్షలు, సెకండ్ సిటింగ్లో 4 లక్షల మంది ఉన్నారు. ఈ రద్దులు టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడం వల్ల సంభవిస్తున్నాయి.వందేభారత్, రాజధాని, దురంతో, శతాబ్ది వంటి వేగవంత రైళ్లు ధర ఎక్కువైనప్పటికీ, వేగం, సౌకర్యం కారణంగా డిమాండ్లో ఉన్నాయి. సికింద్రాబాద్-విశాఖపట్నం మార్గంలో రెండు వందేభారత్ రైళ్లు ఉన్నప్పటికీ, టికెట్లు త్వరగా అయిపోతున్నాయి. ఈ డిమాండ్ను తీర్చడానికి రైల్వే శాఖ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. టికెట్ రద్దుల వల్ల దక్షిణ మధ్య రైల్వే గత మూడేళ్లలో రూ.395.03 కోట్ల ఆదాయాన్ని కోల్పోయింది. ఈ నష్టం అదనపు బోగీలు లేదా రైళ్లను ఏర్పాటు చేయడం ద్వారా నివారించే అవకాశం.

## బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన




**దశ హుజూరాబాద్:** హుజూరాబాద్ మండలంలోని జెడ్పీ హైస్కూల్ సింగాపూర్ లో బుధవారం రోజు విద్యార్థుల కోసం బాలల హక్కులు, సురక్షితమైన స్పర్శ (గుడ్ టచ్ బ్యాడ్ టచ్), అలాగే మొబైల్, సోషల్ మీడియా దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బాలికలు, మహిళల సంక్షేమ శాఖ జిల్లా సమన్వయకర్త శ్రీమతి శైలజ హాజరై, బాలల భద్రతకు సంబంధించిన పలు అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

# నిలిచిన "చెత్త" సేకరణ

❖ ఐదు రోజులు గడుస్తున్న కాలనీలకు రాని వైనం

❖ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ చల్లూరి దయాకర్ రెడ్డి కాలనీలో దుస్థతి



**దశ, అబ్దుల్లాపూర్మెట్ :** ఇంటింటా చెత్త సేకరణ నిలిచింది. గత వారం రోజుల గడుస్తున్నా కాలనీలకు రాని చెత్త సేకరణ సిబ్బంది . దీంతో ఇండ్లలో చెత్త పెరుకపోయి.. ఈగలు, దోమలతో నానా వ్యస్థలు పడుతున్నట్లు కాలనీ వాసులు వాపోతున్నారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ చల్లూరి దయాకర్రెడ్డి కాలనీలో చెత్త సేకరణ రాక దాదాపు వారం రోజులు అయ్యినట్లు ప్రజలు తెలుపుతున్నారు. చెత్త సేకరణించే వారు రాకపోవడంతో కాలనీలలో ఎక్కడపబడితే అక్కడ చెత్తకుప్పలు పెరుకుపోతున్నాయి. అసలే వర్షం దీనికి తోడు సేకరణించకపోవడంతో ఈగలు, దోమలతో డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు సోకే అవకాశముందని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. వారం రోజులు నుంచి చెత్త సేకరణ రాకపోవడంతో శానిటైషన్ అధికారులు ఏమీ చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా చెత్తను సేకరించి వ్యాధులు ప్రబలకుండా చూడాలని వివిధ కాలనీవాసులు వాపోతున్నారు.

# జయశంకర్, గద్దర్ స్ఫూర్తితో అవినీతి రహిత తెలంగాణ నిర్మాణం కై కృషి చేద్దాం: కుంట్ల ధర్మార్జున్

**దశ సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ జాతిపిత తెలంగాణ ఉద్యమ సిద్ధాంత రూపశిల్పి ప్రొఫెసర్ జయశంకర్, ప్రజాయుద్ధ నౌక సామాజిక, ప్రజాస్వామిక తెలంగాణ స్వప్నికుడు గద్దర్ ప్రజాస్వామిక వాది జహీర్ అలీ ఖాన్ ల స్ఫూర్తితో ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణం కై కృషి చేద్దామని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యపేట నియోజకవర్గ ఇన్చార్జి ధర్మార్జున్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, గద్దర్, జహీర్ అలీ ఖాన్ ల వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు తెలంగాణ జన సమితి జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేవలం భౌతిక సరిహద్దుల కోసం వేరు కాదని రాష్ట్ర సాధన పోరాట నినాదం వెనుక ఎంతో సైదాంతిక భావజాల ఉద్యమ కూర్పు ఉన్నదని ఎంతో నిజాయితీతో తెలంగాణ సమాజం తెలంగాణను సాధించుకున్నదని ఆయన అన్నారు. ఎస్టీ సెల్ పట్టణ కన్వీనర్ దేవత సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి లీగల్ సెల్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు కుంచం చంద్రకాంత్, బాషబోయిన వేణు, రాజు, బచ్చలకూరి గోపి, సూర్యనారాయణ, ఫరీద్, ప్రవీణ్, గిరి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కుట్రలో భాగమే కాళేశ్వరంపై విచారణలు

❖ పాశం విష్ణువర్ధన్

**దశ, అడ్డగూడూర్:** జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ పేరిట కాంగ్రెస్ వెల్లడించిన రిపోర్ట్ ట్రాష్ అనీ.. అబద్ధాలు.. అవాస్తవాలు.. రాజకీయ దురుద్దేశాలే ఉన్నాయని, నిపుణుల కమిటీ నిర్ణయం.. సీడబ్ల్యూసీ సూచన మేరకే కాళేశ్వరం మార్పు అని, దానికి అసెంబ్లీ ఆమోదం, క్యాబినెట్, గవర్నర్ అనుమతులూ ఉన్నాయని అయినా కమిషన్ నివేదికపై సీఎం, మంత్రులు పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ సొంత నిర్ణయమనేది కాంగ్రెస్ దుష్ప్రచారమని, చిత్తశుద్ధి ఉంటే కమిషన్ పూర్తి నివేదికను బయటపెట్టాలని మాజీ వైస్ ఎంపీపీ, బి ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాశం విష్ణువర్ధన్ గారు డిమాండ్ చేశారు.